# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 22 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 76 | పేజీలు 09 | వెల : 6/-




## రేవంత్ చెప్పేవి పచ్చి అబద్ధాలు!

- 60వేల ఉద్యోగాలు ఎవరికిచ్చారు?
- రేవంత్, సంజయ్... రహస్య స్నేహితులు: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ప్రజలను మభ్యపెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 60వేల ఉద్యోగాలు ఇచ్చిందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 60వేలు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఎప్పుడిచ్చారు? పరీక్షలు ఎప్పుడు పెట్టారో చెప్పాలి? అని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు జారీ చేస్తూ... బీఆర్ఎస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని సిగ్గు లేకుండా చెబుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో 1.60లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం కాదా? వాళ్లకు ప్రభుత్వం జీతాలు ఇస్తున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, రిజర్వేషన్లకు విఘాతం కలుగుతుందన్నారు. ఈ విషయంలో హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు గ్రూప్–1 ఫలితాలు వెల్లడించొద్దన్న సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. జీవో29కు వ్యతిరేకంగా హైకోర్టులో అభ్యర్థుల తరఫున కొట్లాడతామన్నారు. మూసీ విషయంలో బీఆర్ఎస్

మిగతా 9లో..

## మైనర్ బాలికతో బ్యాడ్ టచ్




8లో..

## డైట్, కాస్మెటిక్ చార్జీలు 40శాతం పెంపు?



- ఉన్నతాధికారుల కమిటీ సిఫారసు
- డిప్యూటీ సీఎం భట్టికి నివేదిక అందజేత
- 26న క్యాబినెట్ భేటీలో నిర్ణయం?
- 16 ఏళ్ల తర్వాత కాస్మెటిక్ చార్జీల పెంపు
- ఏడేళ్ల తర్వాత పెరగనున్న డైట్ చార్జీలు
- రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, హాస్టల్ విద్యార్థులకు వర్తింపు
- 7,65,705 మంది విద్యార్థులకు లబ్ధి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారీ డైట్, కాస్మెటిక్ చార్జీలు పెరగనున్నాయి. ఇవి దాదాపు 40 శాతం మేర పెరిగే అవకాశాలున్నాయి. దీనివల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. చార్జీల పెంపు కోసం ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీ సోమవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు నివేదికను సమర్పించింది. ప్రస్తుతమున్న చార్జీలకు అదనంగా 40 శాతం మేర పెంచాలంటూ కమిటీ సిఫారసు చేసింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో కమిటీ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. నిజానికి సంక్షేమ హాస్టళ్లు, గురుకుల విద్యార్థుల

మిగతా 9లో..

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం

- ముత్యాలమ్మ గుడి ఘటనపై సీఎం హెచ్చరిక
- పోలీసులకు భారీగా పరిహారం పెంపు
- ట్రాఫిక్ నియంత్రణకు ఏఐని వినియోగిస్తాం
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తూ ఉన్మాదంతో మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం గోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ ఫ్లాగ్ డే కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పోలీసు అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు సవ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమనీ, ఇందుకు ఎవరు మోకాలొడ్డినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ముత్యాలమ్మ గుడి ఘటనలో దోషులను అరెస్టు చేశామని చెప్పారు. నిందితులను తామే శిక్షిస్తామంటూ శాంతిభద్రతలకు విఘాతం కల్గించేవారిని ఎలా అనుమతి స్తామని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### పోలీసులకు భారీగా పరిహారం పెంపు

శాంతిభద్రతల పరిరక్షణలో అనేక మంది పోలీసులు అమరులయ్యారని వారి త్యాగాలు ఎనలేనివని సీఎం కొనియాడారు. ఈనేపథ్యంలో వారికి ఇస్తున్న పరిహారాన్ని కూడా భారీగా పెంచుతున్నామని సీఎం ప్రకటించారు. కానిస్టేబుల్ , ఏఎస్ఐ స్థాయి వరకు రూ. కోటి, ఎస్సై నుంచి సీఐ వరకు రూ. కోటి 25 లక్షలు, డీఎస్పీ నుంచి అదనపు ఎస్పీ వరకు రూ. కోటి 50లక్షలు, ఎస్పీ ఆపై స్థాయి అధికారులకు రూ. 2 కోట్ల వరకు చెల్లిస్తామని తెలిపారు. శాశ్వత అంగవైకల్యం పొందిన వారిలో కానిస్టేబుల్ నుంచి సీఐ వరకు రూ.50 లక్షలు, డీఎస్పీ నుంచి అదనపు ఎస్పీ వరకు రూ. 60 లక్షలు, ఎస్పీ ఆపై స్థాయి అధికారులకు రూ. కోటి చెల్లిస్తామన్నారు. ఇంకా తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్ నుంచి సీఐ వరకు రూ.50 లక్షలు, డీఎస్పీ నుంచి ఎస్పీ వరకు రూ.10 లక్షలు, ఆపై స్థాయి అధికారులకు రూ.12లక్షల వరకు నష్ట పరిహారం పెంచినట్టు సీఎం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పోలీసు సిబ్బందికి భోజనం తగిన వసతి ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుం దన్నారు. పోలీసు పిల్లల భవిష్యత్తు కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను 50ఎకరాల్లో నెల కొల్పుతున్నట్టు తెలిపారు. హెూంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు వారి పిల్లలకు అత్యుత్తమ విద్యనందించేందుకు వీటిని ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే తానే స్వయంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో పోలీసు

మిగతా 9లో..

## విద్యుత్ ఛార్జీలు పెంచొద్దు : కెటిఆర్

- పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలి
- బిఆర్ఎస్ హయాంలో పదేళ్లు ప్రజలపై భారం వేయలేదు
- ట్రూ అప్ ఛార్జీల కోసం నెలకు రూ.వెయ్యి కోట్లు ఆనాటి ప్రభుత్వమే భరించింది
- జిఒ 29పై న్యాయపోరాటం చేస్తాం: కెటిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు మా కు సమాచారం అందిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రె సిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటి రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్‌ని కలిసి కోరామని తెలిపారు. విద్యుత్ అనేది రాష్ట్ర అభివృద్ధితో ముడిపడి న అంశమని అన్నారు. 300 యూనిట్లు దాటితే ప్రస్తుతం యూనిట్‌కు రూ.10 ఫిక్స్‌డ్ ఛార్జీ వ సూలు చేస్తున్నారని, ఆ పరిధి దాటితే ప్రస్తుతం

మిగతా 9లో..

## అనుమతులుంటే కూల్చేయం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

చెరువుల్లో నిర్మాణ అనుమతులు మంజూరైన భవనాలను హైడ్రా కూల్చివేయదని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. కూల్చివేస్తారంటూ, చర్యలు తీసుకుంటారంటూ హైడ్రాపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ భయాందోళనలను సృష్టిస్తున్నారని, వాటిని ఎవరూ నమ్మరాదనీ రంగనాథ్ తేల్చిచెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని, చెరువుల్లో అనుమతులున్న నిర్మాణాలకు ఏలాంటి ఇబ్బంది ఉండదనీ, హైడ్రా వాటిని కూల్చివేయదని కమిషనర్ స్పష్టంచేశారు. చట్టబద్ధమైన అనుమతులు ఉన్న అన్ని రియల్ ఎస్టేట్ వెంచర్‌ల వారు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. చెరువుల దగ్గర వచ్చే నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తుందని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ, హైడ్రా చట్టపరంగా చర్యలు తీసుకుంటుందనీ, అనుమతులు లేకుండా కొత్తగా నిర్మిస్తున్న కట్టడాలను చట్టం పరిధిలోనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంగనాథ్ వివరించారు.



TIMES OF VARTHA (22-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/22/2024 6:41 AM Page 2



## ఆర్ఎంపి అబ్బాస్ కుటుంబానికి చేయూత



టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూరు., గత కొద్ది రోజుల క్రితం మరణించిన ఆర్.ఎం.పి అబ్బాస్ కుటుంబానికి కిసాన్ పరివార్ సేవా సంస్థ మండల కన్వీనర్, పదవ తరగతి విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో భాదిత కుటుంబాన్ని ఆదుకున్నారు. కిసాన్ పరివార సంస్థ ఆధ్వర్యంలో 10000 వేలు, తరగతి మిత్రులు ఆధ్వర్యంలో 13000 నగదు ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సేవ సంస్థ సభ్యులు , మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, కాజీ పాషా, నరేందర్, గౌరీషా, ఎస్ .శ్రీనివాస్, కారు పోతుల యాకూబు గౌడ్, నారాయణ, అంబరీష, తదితరులు మిత్రులు అబ్బాస్ పదవరోజు కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండల కేంద్రానికి చెందిన కోరల్ల శ్వేత తాను ఎల్లక్కపేట శివారులో పట్టా భూమి కలిగి ఉన్నానని, ధరణి రికార్డులలో ఇట్టి భూమి అసైన్డ్ భూమిగా చూపుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మొయ్యి వేణుగోపాల్ తన దరఖాస్తులో మందమర్రి పట్టణంలో డా, బిఆర్ అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇట్టి భూమి కబ్జాలకు గురి కాకుండా ప్రహరీగోడ నిర్మించాలని కోరారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం గ్రామానికి చెందిన సంకూరి రాజలింగు తనకు కాసిపేట శివారులో ఉన్న పట్టా భూమి మామిడిగూడ చెరువులో ముంపుకు గురైనట్లుగా ఆన్లైన్లో చూపుతోందని, ఈ పొరపాటును సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం పొనకల్ సెక్టార్ గోండుగూడ అంగన్వాడి కేంద్రంలో సహాయకురాలిగా ఉన్న డి నాగమణి తాను 5 సంవత్సరాలుగా ఇదే కేంద్రంలో పని చేస్తున్నానని, తనను ధర్మారం అంగన్వాడి కేంద్రానికి బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట ఇటిక్యాల గ్రామానికి చెందిన బుద్దే పోచయ్య తాను ఉంటున్న ఇల్లు తన పూర్వీకుల నుండి సంక్రమించిందని, ఇట్టి ఇల్లు గల భూమి ఆబాది ((గ్రామకంఠం)లో ఉన్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మండలం రైల్వే కాలనీకి చెందిన మల్కరి లక్ష్మి తన అత్తమ్మ తాండూరు తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న సమయంలో అనారోగ్య రీత్యా మృతి చెందారని, తన భర్త కూడా మృతి చెందారని, ఎవరు లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నానని, తనకు వారసత్వంగా అట్టి విఆర్ఏ ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామస్తులు తమ గ్రామ పరిధిలోని చెరువు భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నక్షా ప్రకారం చెరువు భూమిని స్వాధీన పరుచుకుని కాపాడాలని దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 21 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్లాగ్ డే



టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణంలో సోమవారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో దేశం కోసం అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేమని, అదే విధంగా మరువలేమని తెలిపారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు ఆకుల సత్తన్న, బూర్ల జ్ఞాని, కార్యదర్శి పుప్పిరెడ్డి రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు, సలహాదారులు పోటు సుధాకర్ రెడ్డి, జి సత్యనారాయణమూర్తి, ఓడేటి కృష్ణారెడ్డి, మాజీ సిటిఓ రవీందర్, వొజ్జల మనోహర్, పి నరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, ఈ సత్యనారాయణ, ఇంద్రసేనారెడ్డి, బి లక్ష్మీనారాయణ గౌడ్, నర్సింగారావు, ఎం కోటేశ్వరరావు, రామస్వామి, రాజన్న, సందీప్, చందు విగ్నేష్, రోసి రెడ్డి, శంకర్ రెడ్డి, రామరాజు, దండే మధు, మల్లయ్య, చంద్రయ్య, టైలర్ శంకర్, మార్కండేయ లు పాల్గొన్నారు.

## పోలీస్ అమర వీరుల త్యాగాలు మరువలేనివి





### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పోలీస్ అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను మరువలేమని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని(ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో కల అమర వీరుల స్తూపం వద్ద బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ పరిధిలోని పోలీసులు సోమవారం పోలీసుల అమర వీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బెల్లంపల్లి ఏసీపి ఏ రవి కుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి సిఐ దేవయ్య, బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్, తాండూర్ సిఐ కుమారస్వామి, బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్ఛం ఉంచి, నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఏసీపీ ఏ రవికుమార్ మాట్లాడుతూ, దేశ రక్షణలో ప్రాణం కంటే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి త్యాగాలను వెలకట్టలేమని, ప్రతీ ఒక్కరూ పోలీస్ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకోవాలని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అక్టోబర్ 21 జాతీయ పోలీస్ చరిత్రలో ఎర్రని అక్షరాలతో లిఖించబడిన రోజన్ని,62 సంవత్సరాల క్రితం భారత సరిహద్దుల్లో పహారా కాస్తున్న పోలీసు దళాలపై చైనీయులు దాడి చేశారని, ఈ ప్రదేశాన్ని హార్ట్ స్ప్రింగ్ గా పిలవబడుతుందని తెలిపారు. ఈ ప్రదేశం లడక్ సమీపంలో అక్షయ చిన్ ప్రాంతంలో 19 అడుగుల ఎత్తులో ఉందని, 1959వ సంవత్సరంలో భారత్ - చైనా సరిహద్దుల్లో దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏటా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజల క్షేమం,సంరక్షణార్థం పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఎద్దైనా ప్రాంతం అభివృద్ధి చెందాలంటే దానిలో శాంతిభద్రతలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని,శాంతిభద్రత పర్యవేక్షణకు, ప్రజల మాన,ప్రాణ,ఆస్తుల సంరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. సంస్కరణ దినోత్సవం పోలీస్ కుటుంబ సభ్యుల గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తీవ్రవాదం ఎక్కువగా ఉన్న సమయంలో అమరులు చేసిన ప్రాణ త్యాగం ఫలితంగా నేడు మనం స్వేచ్ఛగా ఉన్నామని, వారి పోరాట పటిమను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వాలీబాల్ కోర్టు ప్రారంభం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ క్వార్టర్ల ఆవరణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ప్రారంభించి, అనంతరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు కలిసి వాలీబాల్ క్రీడాను ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

## నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

గత శనివారం కురిసిన వర్షానికి మండల పరిధిలోని తిమ్మాపూర్, చిర్రకుంట, పొన్నారం గ్రామాలలో నేలకొరిగిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, ఏఈవో లు ముత్యం తిరుపతి, కనకరాజు లు సోమవారం పరిశీలించి, రైతులకు తగు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేలకొరిగిన వరి దుబ్బలను నిలబెట్టి, కుచ్చులుగా కట్టుకోవడం వలన గాలి వెలుతురు బాగా తగిలి, వివిధ రకాల బ్యాక్టీరియా, శిలీంద్రపు వ్యాధి కారకాల బారి నుండి పంటను కాపాడుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని, నీటిని పొలం నుండి తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు బండి యాదగిరి, సిద్ధం జనార్ధన్, మారిశెట్టి సదానందం, కడియాల రాజయ్య, సురేష్ లు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి కార్మిక వర్గం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ని నమ్మి గురుతర బాధ్యతను అప్పగించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి చేస్తుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆయన ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికులను కలిసి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, గత ఐదు, పది సంవత్సరాలుగా ఎస్డిఎల్ యంత్రాలపై పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందుల గురిచేస్తుందని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే వారికి పదోన్నతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, గని యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా త్వరలోనే అన్ని కేటగిరి కార్మికులకు పదోన్నతి అందజేయాలని డిమాండ్ చేశారు. పెర్క్ పై ఐటి రియింబర్స్మెంట్, కార్మికుల సొంతింటి పథకం కొరకు ఏఐటియుసి పట్టుదలతో ఉందని, కార్మికుల మద్దతు వాటిని ఎలాగైనా సాధిస్తామని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, మైనింగ్ స్టాఫ్ పిట్ కార్యదర్శి బానోతు నాగేశ్వరరావు, నాయకులు ప్రేంలాల్, భూక్య రాజేందర్ నాయక్ , హేమచందు, భగవాన్ రెడ్డి, జి రాంబాబు, సాదుల సంపత్ లు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

### నూతన గనులతోనే ఏరియా భవిష్యత్తు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని, కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్)ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గుర్తింపు సంఘమైన ఏఐటియుసి మొన్నటి వరకు గుర్తింపు పత్రం రాలేదని కుంటి సాకులు చెబుతూ, పది నెలలు గడిచిన ఉలుకు పలుకు లేదని, గుర్తింపు పత్రం వచ్చి నెల దాటిన ఇప్పటివరకు ఎటువంటి హక్కుల పైన సరైన స్పష్టత లేదని ఆరోపించారు. ఇంతవరకు స్ట్రక్చర్ సమావేశాలు లేవని, మిగిలిన ఏడాదిన్నర కాలంలో ఏం హక్కులు సాధిస్తారో, ఉన్న హక్కులు ఊడగొడతారో అనే అయోమయంలో కార్మికులు ఉన్నారన్నారు. కొత్త కొత్త ఉత్తర్వులతో కార్మికులు భయాందోళనలో ఉన్నారన్నారు. పెర్క్ పై ఐటి రియింబర్స్మెంట్ ఏమైందని, కార్మికుడి సొంతింటి కల ఎక్కడికి పోయిందని, కార్పొరేట్ వైద్యం ఎక్కడ ఉందని, నూతన గనులేవి, నూతన పనులేవని ప్రశ్నించారు. గడిచిన 10 ఏండ్ల లో ఒక్క గనిని సైతం తెరవలేదని, కానీ పది గనుల వరకు మూతపడడం వలన యువతకు భవితే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పెరగాల్సింది పోయి తరగిపోయారని, యువకులు నిరుద్యోగంతో విలవిల్లాడుతున్నారని తెలిపారు. జిపి రావ్ హయాంలో మరొకసారి కనీసం 10,000 మంది యువకులకు పరుగు పందెంతో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి రావాల్సిన 34 వేల కోట్ల రూపాయల బకాయిలను వెళ్లే చెల్లించాలని కోరారు. ఏరియా బ్రతకాలంటే ఆర్కే ఓసిపి, కేకే 6, శ్రావణపల్లి ఓసిపి లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు వెల్ది సుదర్శన్, నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి, సంతోష్ లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



శ్రీరాంపూర్ కు చెందిన ఎం కిరణ్ అనే రక్తం అవసరం ఉండటంతో జిల్లా కేంద్రమైన మంచి ర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, రక్తదానం చేసిన దాత ఆరోగ్యం సైతం బాగుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుకోవడం కోసం రక్తదానం చేయడం కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాసీపేట మండల నాయకులు సంకె రాజకుమారి పాల్గొన్నారు.

TIMES OF VARTHA (22-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/22/2024 6:41 AM Page 3



# బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ..

**2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ**

**సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



సింగరేణి వ్యాప్తంగా సంస్థలో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సింగరేణి లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూగర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ, సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసినట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియకు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని, ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే పదోన్నతి ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ ఎన్ బలరామ్ సూచించారు. గైర్హాజరీలు చేస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడిన తర్వాత కంపెనీ కల్పించే అనేక అదనపు అవకాశాలను, సౌకర్యాలను పొందే వీలుంటుంది. ముఖ్యంగా అంతర్గత ఖాళీలను భర్తీ చేసే సమయంలో వీరికి అవకాశం లభిస్తుంది. సింగరేణిలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇదొక తొలిమెట్టుగా భావించవచ్చు. శ్రీరాంపూర్ ఏరియాలో అత్యధికంగా 662 మంది జనరల్ మజ్దూర్లుగా అత్యధికంగా శ్రీరాంపూర్ నుంచి 662 మంది ఉద్యోగోన్నత పత్రాలను పొందారు. రామగుండం-1 ఏరియాలో 552 మంది, భూపాలపల్లి లో 467 మంది బదిలీ వర్కర్లు జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు. మందమర్రిలో 310 మంది, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టు ఏరియాలో 218 మంది, ఆర్జీ-3 ఏరియాలో 50 మంది, కార్పోరేట్ లో 25 మంది, మణుగూరులో 19 మంది, ఆర్జీ-3 లో 12 మంది, కొత్తగూడెంలో 16 మంది, ఇల్లందు, బెల్లంపల్లిలో 9 మంది చొప్పున జనరల్ మజ్దూర్లుగా రెగ్యులరైజ్ అయ్యారు.

## అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన పాదయాత్ర గురుస్వామికి ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ అయ్యప్ప ఆలయ మహాపాదయాత్ర గురుస్వామి గురువినాయ్ గురుస్వామి దంపతులు అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేసిన సందర్భంగా బాన్సువాడ పట్టణంలో అయ్యప్ప సేవ సమితి సంఘ సభ్యులు ఆలయ గురుస్వాములు ఘన స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో గురు స్వామి దంపతులు రేణుక వినయ్ కుమార్ గురు స్వామి కి ఘనంగా షాలువ కప్పి సన్మానం చేశారు. తన కూతురు,అల్లుడు అమెరికాలో స్థిరపడినందున గత రెండు నెలల క్రితం అమెరికా వెళ్లారు. వెళ్లడమే కాదు అక్కడి వింతలు,విశేషాలనుతనశిష్యులు,ఆత్మీయులు,అభిమానులు, బంధుమిత్రులకు సోషల్మీడియా ద్వా రాఎప్పటికప్పుడుతెలియజేస్తూ ఎలాంటి కల్మషం లేకుండా జ్ఞానాన్ని ప్రసారింపజేశారు. దింతో ఆయన అందరి అభిమానాన్ని చురగొన డంతోపాటుఅభిమానుల సంఖ్య మరింత పెరిగిపోయింది. బాన్సువాడ కు ఆయన రాకను తెలుసుకున్నశిష్యులు,అభిమానులు బంధుమిత్రులు ఘన ంగా స్వాగతం పలికారు. వీరేకాక తన పార్టీ శ్రేణులు, కాంగ్రెస్, బిఆరెస్ నాయకులు సైతం స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు,గురుస్వాములు, సంతోషిమాత సేవ సమితి సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం



**బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

త్వరలో జరుగుతున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి విజయం తధ్యమని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ లు తెలిపారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సాగుతున్న బిజెపి సభ్యత్వం పై సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సభ్యత నమోదు సమీక్ష సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా బిజెపి సభ్యత్వానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని, ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి సభ్యత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర పార్టీ విధించే లక్ష్యం మేరకు ప్రతి మండలంలో సభ్యత్వం చేయించాలని దిశా నిర్దేశం చేశారు. అనుకున్న లక్ష్యం మేరకు బిజెపి సభ్యత్వం చేస్తే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయమన్నారు. బిజెపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి, ప్రజలకు బిజెపి సభ్యత్వం అందించి, నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎనగందుల కృష్ణమూర్తి, పత్తి వెంకటకృష్ణ, గాదె శ్రీనివాస్, తుల ఆంజనేయులు, అక్కల రమేష్, జోగుల శ్రీదేవి, మాధవరపు వెంకట రమణారావు, వంగపల్లి వెంకటేశ్వరరావు, స్వామి రెడ్డి లు పాల్గొన్నారు.

## కార్మికునిపై అక్రమ కేసులు బనాయించిన క్వాలిటీ జిఎం పై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



కార్మికుని అకారణంగా విధుల నుండి తొలగించడమే కాకుండా అక్రమంగా తప్పుడు కేసులు బనాయించిన సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా బెల్లంపల్లి రీజినల్ క్వాలిటీ జిఎం అల్లి రాజేశ్వర్ పై సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్వాలిటీ జయం వద్ద కన్వియన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్న అత్తర్ హుస్సేన్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు తన ఇంటి పనులు చేయడం లేదని, తన వ్యక్తిగత అవసరాల కొరకు వాహనం వాడుకొని ఆ లెక్కలను బిల్లులలో పెట్టని కారణంగా విధుల నుండి తొలగించారని ఆరోపించారు. ఆ కార్మికుడికి మద్దతుగా నిలిచిన యూనియన్ నాయకుల పై, డ్రైవర్ పై తప్పుడు కేసులు బనాయించారన్నారు. సింగరేణిలో ఎక్కడలేని విధంగా శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో రీజినల్ క్వాలిటీ జిఎం అల్లి రాజేశ్వర్ కార్మికులపై తప్పుడు కేసు బనాయించడం సంస్థ మనగడకే మాయని మచ్చ అని తెలిపారు. ఇంటి పనులు చేయడం లేదని, తప్పుడు బిల్లు పెట్టడం లేదని విధులను తొలగించడం కంటే దుర్మార్గమైన చర్య మరొకటి ఉండదన్నారు. అధికారం, డబ్బు ఉంటే ఏదైనా చేయొచ్చునని అహంకారంతో కార్మికుని కుటుంబాన్ని రోడ్డుమీద పడేయడమే కాకుండా తప్పుడు కేసులు బనాయించి కోర్టు చుట్టూ తిరిగేలా చేస్తున్నాడని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తే దానిపై పూర్తి విచారణ చేయడానికి కొత్తగూడెం నుండి సైతం అధికారులు వచ్చి విచారణ చేశారని, విచారణ చేసిన యాజమాన్యం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. అల్లి రాజేశ్వర్ వ్యవహారం డైరెక్టర్ల విచారణలో తేలినప్పటికీ ఎందుకు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి, సంస్థ మనగడకే కళంకం తెచ్చిన బెల్లంపల్లి రీజినల్ క్వాలిటీ జిఎం అల్లి రాజేశ్వర్ పై తగిన చర్యలు తీసుకోవాలని, కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేస్తామని తెలిపారు.

## బాన్సువాడ సబ్ కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించిన బేడ బుడగ జంగం కులస్తులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బేడా బుడగ జంగం కులస్తులు దళిత నాయకులు అయ్యాలా సంతోష్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి వరకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నాము.1994 ఎస్సీ వర్గీకరణ జరిగిన ఇప్పటివరకు ఏ విధంగా కూడా మాకు లబ్ధి చేకూర లేదు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ కోసం సబ్కమిటీ వేసినందున దయచేసి మాతరఫున విన్నవించగలరని తెలియజేశాము. బేడ బుడగ జంగం కులస్తులకు ఎస్సీ వర్గీకరణ జరిగితే 8/. శాతం రిజర్వేషన్ ను ప్రత్యేకంగాకేటాయించాలని,మాకు కేటాయించిన రిజర్వేషన్లు సరైన అభ్యర్థులు లేకపోతే కిందిస్థాయి లేదా పై స్థాయి వర్గాలకు బదిలీ చేయకూడదు. వాటినిబ్యాక్లాగ్లోఉంచాలి.ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అన్ని ఉపకులాలకు అందాయి, మా బేడ బుడగజంగంకులస్తులకు సరైన విధంగా పథకాలు అందడం లేవు.ముందుగా మా కులస్తులకే అందే విధంగా చూడగలరు. ఈ కార్యక్రమంలోబేడ బుడగ జంగం జిల్లా ఉపాధ్యక్షులు తూర్పాటిఅంజయ్య,బాజలాలు,సదుల దుర్గ ప్రసాద్,ఆంధ్రశి దేవదాసు, చిత్తారి పెద్ద కాశయ్య, ఆంధ్రశి రాములు, కప్పరి సాయి బాబా,సిత్తారి సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణికి మంచి రెస్క్యూ సేవలు అందించాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి రెస్క్యూ సిబ్బంది సేవలు అభినందనీయమని, ముందు ముందు సైతం సింగరేణికి మంచి రెస్క్యూ సేవలు అందించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. ఇటీవల నిర్వహించిన రెస్క్యూ పోటీలలో బహుమతులు గెలుపొందిన సిబ్బందిని సోమవారం ఆయన ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అభినందించి, శాలుదనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 15 నుండి 17 వరకు ఆర్జిత 2ఏరియాలోని రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో ఏరియా ఉత్తమ ఫస్ట్ ఎయిడ్, ఉత్తమ సెకండ్ రెస్క్యూ, రికవరీ తోపాటు ఓవరాల్ గా మూడవ బహుమతులను గెలుపొందడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా దన్సార్ లో జరుగు ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలు- 2024 ఏరియా నుండి బెల్లంపల్లి రీజియన్ రెస్క్యూ స్టేషన్ నుండి కె గణేష్ రామన్, సాంబశివుడు పాల్గొననున్నారని, వీరికి శిక్షణ ఇచ్చిన టీం సభ్యులు రెస్క్యూ బ్రిగేడ్ సభ్యుడు టి సంపత్, శ్రీరామ్, జె వెంకటేష్, ఎన్ మనోహర్ లను జిఎం అభినందించారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, బిపిఏ రీజియన్ ఎంఆర్ఎస్ ఇంచార్జ్ ఏ రామ్మోహన్, డివైపిఎం మైత్రేయ బందు, రెస్క్యూ టీమ్ కెప్టెన్ కే గణేష్ రామన్, రెస్క్యూ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## అంకో ల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం లోని అంకోల్ గ్రామం లో ఉడేప్ కాంత్ రెడ్డి 4 వర్ధంతి సందర్బంగా ప్రాథమిక పాఠశాల లో పరీక్ష పాడ్ ల పంపిణి కుమారుడు వెంకట సేన రెడ్డి చేతుల మీదుగా 35 మందివిద్యార్థులకుఅందచేసాము. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు నాదిమ్ సార్, శ్రవంతి, చందూరి హన్మాండ్లు, సాయగౌడ్, బాలాజీ, తదితరులు, పాల్గొన్నారు.

## అంత్యక్రియలో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ మండల మాజీ ఎంపీపీ మహమ్మద్ ఏజాజ్ సోదరిమణి నిన్న సాయంత్రం అనారోగ్యం తుదిశ్వాస విడిచారు,విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బిచ్కుంద మండలం హస్గుల్ గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలో పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఎజాజ్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిఓదార్చారు.బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డి తో ఉన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ మధుబాబు

**పాల్గొన్న తాహసిల్దార్, ఆర్ ఐ లక్ష్మణ్**

**ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ సేవలను అభినందించిన ప్రముఖులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్







పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బోనకల్ పోలీస్ శాఖ,ప్రెస్ క్లబ్1 సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని ఎస్సై కె మధుబాబు పాల్గొన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, పిసిసి సభ్యుల పైడిపల్లి కిషోర్ కుమార్, మిషన్ భగీరథ డిఈ శ్రీనివాసరావు,ఆర్ఐ జి లక్ష్మణ్,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారంతా ఎలాంటి అపోహలకు గురి కాకుండా రక్తదానం చేయవచ్చు అన్నారు.ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆర్గనైజర్ ఇరుగు నవీన్ కుమార్,ప్రెస్ క్లబ్1 ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో మరిన్ని రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు.రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన వివిధ గ్రామాల యవతను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్య అతిథులను ఆశ్రయ సేవా సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో షీల్డ్ అందించి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ రక్త శిబిరంలో ప్రెస్ క్లబ్ 1 గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,క్లబ్ అధ్యక్షులు డేగల వేలాద్రి,ఉపాధ్యక్షులు మందా సత్యానందం,సహాయ కార్యదర్శి వెంగళ గౌతమ్,క్లబ్ గౌరవ సభ్యులు తగరం రమేష్,దారిల్లి రాకేష్ లు పాల్గొని రక్తదానం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 22-10-2024



## మా ఊరు ని బాగు చేయండి సారు

### పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదు

### గ్రామస్తుడు కోట్రాంగి తరుణ్.. ప్రజావాణిలో ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జిల్లాలోని జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన పంచాయతీ కార్యదర్శి గత పదిహేను రోజులుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి రాకపోవడంతో, గత కొద్ది రోజులుగా గ్రామపంచాయతీ కార్యాలయంకి తాళం వేసి ఉంటుందని, ఫోన్లు చేసినప్పటికీ కూడా స్పందించకపోవడంతో ఊరిలో అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని పారిశుద్ధ్య పనులు జరగడంలేదని, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తుడు కోట్రంగి తరుణ్ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల డిపిఓ చర్యలు తీసుకుంటామని ఇచ్చిన మెమోను సైతం లెక్కచేయకుండా పంచాయతీ కార్యదర్శి గ్రామాన్ని పట్టించుకోవడంలేదని, గ్రామా అభివృద్ధికి నిర్లక్ష్యం వహించకుండా, విధులను సక్రమంగా నిర్వర్తించే పంచాయతీ కార్యదర్శి నియమించగలరని జిల్లా కలెక్టర్,డిపిఒ లను కోరారు.

## బోర్లం మాజీ సర్పంచ్ సుందర్ రామయ్య సతీమణిసీతారత్నంకు శ్రద్ధాంజలి ఘటించిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ మాజీ సర్పంచ్ జాస్తి సుందర్ రామయ్య భార్య సోమవారం మరణించడం జరిగింది. బోర్లం క్యాంప్ గ్రామంలో ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వారి కోసం కుమారులు కోడళ్ళుజాస్తి విజయ్ కుమార్ మాధురి, కూతుళ్లు అల్లుళ్లు విజయ లక్ష్మి ఉదయ్ భాస్కర్,వారినిస్మరించుకుంటూగ్రామ ప్రజల కోసం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోర్ల ఉమ్మడి జీపీ పరిధిలోని గ్రామాల నాయకులు ప్రజలు ఉద్యోగులు అందరూ సీతారత్నం కి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. సుందర్ రామయ్య బోర్లం గ్రామానికి రెండుసార్లు సర్పంచ్ గా ఉండి ప్రజలకు సేవ చేయడం జరిగిందని ప్రజలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాన్స్వాడ మండలరెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహులు,పీర్యా నాయక్ కొండా శ్రీశైలం పుట్టి లక్ష్మణ్ ,పల్లి సాయిలు, ఎంబరి ఆనంద్ ,సతీష్ గౌడ్, సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, నారాయణరెడ్డి,విట్టల్ రెడ్డి, సంజీవరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, మన్నే రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్తలు, ప్రజలు, ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నేతల నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రైతు భరోసా ఎగవేతపై టిఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారు .ఈ సందర్భంగా బారాస బాన్సువాడ నియోజకవర్గం నాయకుడు, బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మాట్లాడుతూ వానకాలం వేసవికాలం రెండు పంటలకు కలిపి ఒకేసారి 15000 ఇచ్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలన్నారు. రైతులకు సంబంధించిన ఇద్దరు నేతలు రైతులకు క్షమాపణ చెప్పి తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. అనంతరం భార స ప్రభుత్వానికి అనుకూలంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల స్థానిక బారాస నాయకులతోపాటు బాన్సువాడ బారాస నాయకులు మోచి గణేష్, రమేష్ యాదవ్, తదితరులు, పాల్గొన్నారు.

## విసీల నియామకాల్లో లంబాడీలకు తీవ్ర అన్యాయం

### రాథోడ్ జీవన్ నాయక్( ఎల్. ఎస్. ఓ.జిల్లా అధ్యక్షుడు)

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ



రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ వి సీల నియామకంలో లంబాడి ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ నాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం లంబాడీలు ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలా ంటి సామాజిక వర్గం నుండి రెగ్యులర్ వీసీల్లో లంబాడి ప్రొఫెసర్లకు స్థానం కల్పించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి మిగిలిన యూనివర్సిటీల విసీ ప్రకటనలో కచ్చితంగా లంబాడి సామాజిక వర్గం ప్రొఫెసర్లకు స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనియెడల తమ సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రైతుబంధు విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని

చింతకాని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా తక్షణమే ఖరీఫ్ సీజన్ కు రైతుబంధు విడుదల చేయాలని చింతకాని మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలోమండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, సానుభూతిపరులు, రైతులు పాల్గొన్నారు .

## స్పెషల్ ఫండ్, జనరల్ ఫండ్, పట్టణ ప్రగతి నిధులతో అభివృద్ధి పనులు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని 23వ డివిజన్ కోసం స్పెషల్ ఫండ్, జనరల్ ఫండ్, పట్టణ ప్రగతి నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. 22, 23 డివిజన్ లో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్ తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 23వ డివిజన్ కు స్పెషల్ ఫండ్ 11.5 లక్షలు, జనరల్ ఫండ్ 10 లక్షలు, పట్టణ ప్రగతి ధ్వరా 10 లక్షల నిధులతో హనుమాన్ నగర్, పద్మనగర్ లో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అభివృద్ధిపై ప్రతేక దృష్టి పెట్టాలని నగర అభివృద్ధికి, సుందరికరణకు స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ బకాయి నిధులు చెల్లించి, నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని సూచించారు. 23, 24 డివిజన్ ను కలిపే రోడ్ నిర్మాణానికి విశ్వశాంతి యాజమాన్యం రోజరాణి 300 గజాలు ఉచితంగా ఇవ్వడం సంతోషం అని, నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అయినా విశ్వశాంతి యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే 22వ డివిజన్ మహాలక్ష్మి నగర్ లో జనరల్ ఫండ్ 10 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణాపనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23, 22వ డివిజన్ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, పంచారెడ్డి లావణ్య, లింగం, బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఎర్రగుంట లక్ష్మణ్, హరీష్ రెడ్డి, కైరంకొండ మురళి, హరీష్, దర్మేందర్ పాల్గొన్నారు.

## ట్రై సైకిళ్లు, కృత్రిమ కాళ్లు పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

రోటరీ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఎన్నారై పట్లోళ్ల మోహన్ రెడ్డి సహకారంతో వికలాంగులకు ట్రై సైకిళ్లు, కృత్రిమ కాళ్లు పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించిన ఎంపిక శిబిరాన్ని నసురుల్లాబాద్ మండలంలోని నెమిలి శ్రీ సాయి బాబా ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని నిజాంబాద్, కామారెడ్డి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## చెక్ పోస్ట్ తనిఖీ లో సబ్ కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలంలోని మంజీరా నది మొదటి బ్రిడ్జి వద్ద ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ చెక్పోస్టును బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి అక్రమ ఇసుక, ధాన్యం ,నగదు, మద్యం, రవాణా జరిగితేగుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పొతంగల్ తహసిల్దార్, తదితరు లు, పాల్గొన్నారు.

## చెవుల పాపయ్యకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు



టైమ్స్ అఫ్ వార్త-చంద్రుగొండ

చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన చెవుల పాపయ్య కుటుంబ సభ్యులను చండుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. సోమవారం గానుగపాడు గ్రామంలో జరిగిన పాపయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్తి నాగేశ్వరరావు, కేలోతు శ్రీనివాస్ నాయక్, మారుతి సత్యనారాయణ, నునావత్ బింజ్యా, బుక్య సేవ్య, బ్రహ్మం, పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరులకు నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్



పోలీస్ అమరవీరులకు మాక్లూర్ ఎస్ ఐ వారి సిబ్బందితో, పోలీస్ కళాబృందం తో కలిసి అమ్రాద్ గ్రామంలో,సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు.విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూలమలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా పోలీస్ కాళాబృందం యువత చెడు,అలవాట్లకు దూరంగా యుండాలని అవగాహన కల్పించారు .ఎస్ ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, పోలీసులు తమ విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ముందుకు సాగుతారని గుర్తు చేశారు.సెలవులు,, పండుగలు అనే తేడా లేకుండా విధుల్లో పాల్గొనడంతో పాటు, తమ విధుల పట్ల గౌరవప్రదంగా నడుచుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రాజశేజర్ తోపాటు, హెడ్ కానిస్టేబుల్ అడెల్లు , కానిస్టేబుల్ శ్రీనిస్ ,అజయ్, వీడిసి, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కనకపుడి నాగయ్య(లేటు) కు 45000 వేల రూపాయలు సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైనది ఆమెకు చెక్కును అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, పెరిక ప్రభాకర్, గుండెపోగు ప్రభాకర్, గొర్రెముచ్చు అంతోని పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ముగిసిన ఎక్యు ప్రెషర్, మేగ్నెటిక్, వైబ్రేషన్ చికిత్స శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



బాన్సువాడ లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో లయన్స్ భవన్ లో వారం రోజులుగా నడుస్తున్న ఆక్యుప్రెషర్,మాగ్నెటిక్ , వైబ్రేషన్స్ చికిత్స శిబిరం నేటితో ముగిస్తున్న సందర్భంగా రాజస్థాన్ జోధ్ పూర్ నుండి వచ్చిన డాక్టర్ల బృందానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు దుద్దాల అంజిరెడ్డి ,కోశాధికారి బెజగం వెంకటరమణ టీచర్ సన్మానించారు.ఈ ఆరోగ్య శిబిరానికి వచ్చిన పేషంట్స్ నుండి కేవలం 200 రూపాయలు నామమాత్రపు రుసుము తీసుకొని వరంరోజుల పాటు ట్రీట్మెంట్ లయన్స్ క్లబ్ వారు చేయించడం బాగుందని పలువురు చెప్యారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు,శిబిరానికి వచ్చిన పేషంట్స్ పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లికి స్వాగతం పలికిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్





నిజామాబాద్ నగరంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు సోమవారం జిల్లాకు విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావుకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు పి. సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్, కమిషనర్ భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు మంత్రి జూపల్లి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

TIMES OF VARTHA (22-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/22/2024 6:42 AM Page 5



## న్యాయమూర్తుల కోసం క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ కోర్ట్ న్యాయమూర్తులకు నివాస యోగ్యానికి నాలుగు క్వార్టర్ ల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. హై కోర్టు న్యాయమూర్తులు కె.సురేందర్, లక్ష్మీనారాయణ అలిశెట్టి వర్చువల్ గా క్వార్టర్స్ నిర్మాణ పునాదుల పనులను ప్రారంభించారు.అనంతరం సబ్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం పక్కన గల స్థలంలో న్యాయమూర్తుల క్వార్టర్స్ నిర్మాణానికి సామూహికంగా పూజారులు, ఇమామ్, ఫాస్టర్ ల చే పూజలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా 5వ జిల్లా అదనపు న్యాయమూర్తి రవికుమార్ మాట్లాడుతూ బోధన్ న్యాయమూర్తుల సౌకర్యార్థం నాలుగు క్వార్టర్ ల నిర్మాణానికి 5 కోట్ల 4 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు.నలుగురు న్యాయ మూర్తుల నివాసయోగ్యానికి గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు ఫస్ట్ ఫ్లోర్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ఇన్చార్జి న్యాయమూర్తి హరి కుమార్, బోధన్ సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి శేష తల్ప సాయి, ఏసిపి శ్రీనివాస్, సీఐ వెంకట నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొషెట్టీ, ప్రధాన కార్యదర్శి కోటేశ్వర రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్యామ్ రావు, ప్రభుత్వ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది,కోర్ట్ సిబ్బంది, బి శిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాప్యానికి తావులేకుండా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ మంజూరీలు







### చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

### రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ.50 లక్షలు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్దిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేయగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, టి. జీవన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొని 513 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.5.13 కోట్ల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను అందజేశారు.

### నిరుపేద కుటుంబాలకు బాసటగా ఈ పథకం

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.., నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్దిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా శీఘ్రగతిన మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు.

### గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలనతో 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కురుకుపోయింది

నిజానికి గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలన కారణంగా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతీ నెలా వడ్డీ రూపేణా రూ. 6 వేల కోట్లను ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించాల్సి వస్తోందని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. అయినప్పటికీ ఎనలేని ఆర్థికభారాన్ని సైతం భరిస్తూ తమ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీని అమలు చేయడంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించేలా, 20, 21 ప్యాకేజీల పనులను పూర్తి చేయించేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికగా ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు.

### 2007లోనే అప్పటి సీఎం వైయస్సార్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూత.. షబ్బీర్ అలీ

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ., 2007వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డితో కలిసి తన ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూతను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ తోడ్పాటు క్రమక్రమంగా పెరుగుతూ ప్రస్తుతం షాదిముబారక్, కల్యాణలక్ష్మి కింద లక్షా 116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు తోడ్పాటును అందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు అందజేస్తుందని తెలిపారు.

### ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన.. మహేష్ కుమార్ గౌడ్

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ., ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ, నిర్లక్ష్యానికి గురైన నిజామాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. రాజకీయాలకు అతీతంగా నగర ప్రగతికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజా భివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంద్





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



సికింద్రాబాద్ శ్రీ ముత్యాలమ్మ ఆలయం విధ్వంసం, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందువులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని ఖండిస్తూ సోమవారం ఎడపల్లి మండల కేంద్రంలో బిజెపి,విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూవాహినిల అధ్వర్యంలో సంఘవిద్రోహ శక్తుల దిష్టి బొమ్మను దహనం చేసారు. ఈమేరకు బిజెపి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ వాహినిల అధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రం బంద్ ను నిర్వహించారు.ఈసందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ...శ్రీముత్యాలమ్మ ఆలయం విధ్వంసం చేసిన సంఘవిద్రోహ శక్తులను వెంటనే పట్టుకొని జీవితఖైదు శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. గతంలో రజాకార్ల కు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్యలను స్ఫూర్తిగా తీసుకోవాలని,రాబోయే కాలంలో హిందూ దేవాలయాలు హిందూ దేవుళ్ళ విగ్రహాలు ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని తిరుగుబాటు ఎడపల్లి నుండే ప్రారంభం అవుతుందని హెచ్చరించారు. సూడో సెక్యులర్ వాదులు ఇకనైనా కళ్ళు తెరిచి హిందూ బంధువులపై జరుగుతున్న అమానుష సంఘటనలపై మౌనం వీడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, శివచైతన్య, బూత్ అధ్యక్షులు దేవర్ల నవీన్, కట్కం సుధాకర్,వీరేందర్,ద్యాకం సాయిరెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ సాయి, నాయకులు ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్, అనిరుధ్ గౌడ్, హిందూవాహిని జిల్లా కార్యదర్శి మీసాల రఘు, తదితరులు పాల్గొన్నారు.

## 'పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు, బూరోళ్ల అశోక్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. కల్లడి, రాంచంద్రపల్లి, గ్రామాలలో కొనుకోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులు పండించిన వరి ధాన్యాన్ని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రహించాలీ తప్ప, దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతు పండించిన వరి ధాన్యాన్ని, రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని, కల్లాలో ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని అన్నారు. స్వచ్ఛమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వల్ల విక్రహిస్తే,కడ్తా లేకుండా మిల్లర్లు కొనుగోలు చేస్తారని సూచించారు. చైర్మన్ తో పాటు వైస్ ఛైర్మెన్ గుండారం శేఖర్, సంఘం డైరెక్టర్ గంగారాం మాజీ వైస్ ఛైర్మెన్ రమేష్,ప్రజాప్రతినిధులు దేగపోశెట్టి, సుక్కి సుధాకర్,సెక్రెట్రి బి.ప్రవీణ్ కుమార్,,సిబ్బంది వివిధగ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 100 డయిల్ దుర్వినియోగం చేసిన వ్యక్తికి జైలు శిక్ష..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అత్యవసర సమయాల్లో ప్రజలకు ఉపయోగించే సేవలను దుర్వినియోగం చేసినందుకు న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు సోమవారం పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు. బోధన్ పట్టణం రాకాసి పేట్ కి చెందిన శంకర్ 100 డైల్ చేసి దుర్వినియోగం చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి శేష తల్పసాయి ఆ వ్యక్తికి ఓరోజు జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

## కనుల పండువగా శారదా దేవి మాత శోభాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



శారద మహిళ మండలి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో శారదా దేవి మాత శోభాయాత్ర సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శారద మహిళా మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని చావిడి వద్ద మండపంలో అమ్మవారిని ప్రతిష్ఠించి ఐదురోజుల పాటు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శోభాయాత్రలో భాగంగా అమ్మవారిని అందంగా అలంకరించి సంప్రదాయ బద్ధంగా మహిళలు భజనలు, కీర్తనలు ,నృత్యాలు చేస్తూ ఐదవ రోజు మండపం నుండి ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా బైపాస్ వద్ద గల పాండు చెరువులో నిమజ్జనం చేస్తామని శారదా మహిళా మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూముపద్మ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యా దామోదర్, శారద మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 317 జీవో బాధితుల సమస్య పరిష్కరించండి

### ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

317 జీవో బాధితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికత కోల్పోయిన వారందరికీ త్వరగా న్యాయం చేయాలని, సొంత జిల్లాలకు పంపేలా ప్రభుత్వాన్ని ఒప్పించి నివేదికలో స్థానికత తప్పకుండా ఉండేలా చూడాలని వినతి పత్రం ద్వారా కోరారు. దీనికి స్పందించిన ప్రొఫెసర్ కోదండరాం... ప్రభుత్వం స్థానికత కోల్పోయిన వారందరికీ న్యాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. కానీ మీలో కొందరు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు కేవలం డిస్ లోకేటెడ్ వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ గందరగోళం సృష్టిస్తున్నారు కదా! అని అంటూ ... అయినా కూడా ప్రభుత్వం 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయిన అందరికి తప్పకుండా న్యాయం చేస్తుందని, చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగ నర్సయ్య, నవీన్, పండరి, దాస్, ప్రశాంతి, సంధ్య, రత్న కుమారి, మౌనిక, సృజన పాల్గొన్నారు.

## అంబెంలో మహిళా అదృశ్యం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని అంబం గ్రామానికి చెందిన నేరడి నర్సవ్వ గతవారం రోజులుగా కనిపించడం లేదని ఆమె కుమార్తె అనిత సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. వారంక్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయిందని ఇప్పటికీ ఇంటికి రాలేదని ఆమె పిర్యాదు చేశారు.అనిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఆచూకి తెలిసిన వారు ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరని ఆయన కోరారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పోలీసు అమరవీరులను, వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ పరేడు గ్రౌండ్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేశ రక్షణలో బి.ఎస్.ఎఫ్, సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు రక్షణ దళాలు దేశ, సమాజ రక్షణకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక మనందరి సంరక్షణకు పాటుపడుతున్నారని అన్నారు. ఎండనక, వాన ఆనక సరిహద్దుల వెంట గస్తీ కాస్తూ మనందరికి రక్షణ కల్పిస్తున్న పోలీసులు వారు నిర్వహించే వృత్తి చాలా గొప్పదని అభివర్ణించారు. అటువంటి వృత్తిలో అమరులైన పోలీసులను స్మరించు కోవటం అనేది వారిని గౌరవించడం, శాంతిని నెల కొల్పటం కోసం పోలీసులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. వారిని స్మరించుకోవటం మనందరి కర్తవ్యం అని, పోలీస్ అమరవీరుల త్యాగం మరవరాని దని, విధి నిర్వాహణలో ప్రాణాలు స్మరించుకోవటమే మనందరి విధి అని తెలియ జేశారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు విజయవ ంతంగా అమలవుతుండడం వెనుక పోలీసులు కృషి దాగి ఉ ందని అన్నారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. అనంతరం నిజామాబాద్





అదనపు పోలీస్ కమీషనర్ బి. కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ పోలీస్ తమ విధి నిర్వహణలో కర్తవ్యం కోసం ముందుంటారన్నారు. 1959 అక్టోబర్ 21న విధి నిర్వహణలో ఉన్న 10 మంది సి.ఆర్.పి.యఫ్ సిబ్బంది లడక్ లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా ఎదురు దాడిలో ప్రాణాలు అర్పించడంతో అప్పటి నుంచి ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం కాలంలో దేశ వ్యాప్తంగా 214 పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, మన తెలంగాణ రాష్ట్రం పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్లలో 1986 సంవత్సరం నుంచి నేటి వరకు 19 మంది పోలీసు అధికారులు తమ ప్రాణాలను కోల్పోయారని, అమరులైన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరం విధులు గౌరవ ప్రధంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. అనంతరం ఏడాది కాలంలో విధి నిర్వాహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది సిబ్బందికి " పేరు పేరున" నివాళులు అర్పించి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. వారి ఆత్మశాంతికి అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అమరవీర ుల కుటుంబాలకు గిఫ్ట్ ప్యాకేజీలు అదనపు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ ( లా అండ్ ఆర్డర్ ) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్,



సి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పిలు, శ్రీనివాస రావు, రవింధర్ రెడ్డి, నాగేంద్ర చారీ, నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సి.ఐలు, ఎస్.ఐలు 1, 2, 3, 4, 5, 6 రిజర్వుఇన్స్పెక్టర్స్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి

### బోధన్ ఏసీపీ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి పోలీస్ స్టేషన్లో అమర పోలీసు వీరులకు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూలమలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎసిపి శ్రీనివాస్ పోలీస్ అమరవీరుల త్యాగాలను కొనియాడారు. పోలీసులు తమ విధుల పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ముందుకు సాగుతారని గుర్తు చేశారు. సెలవులు పండుగలు అనే తేడా లేకుండా విధుల్లో పాల్గొనడంతో పాటు తమ విధుల పట్ల గౌరవప్రదంగా నడుచుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ వంశీ కృష్ణ రెడ్డి, ఏడపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ముగ్గురిలో ఇద్దరికి జరిమానా ఒకరికి జైలు శిక్ష విదించినట్లు సోమవారం పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. మద్యం సేవించిన వ్యక్తులను కోర్టులో హాజరు పరిచారు. న్యాయ మూర్తి శేష తల్పసాయి నిందితుడు హైమద్ కు ఒకరోజు జైలు శిక్ష, వేయి రూపాయలు జరిమానా విధించినట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు.

# 'జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఎమ్మెల్యే నాగరాజును కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... జర్నలిస్టులు అందరూ సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్,



కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి కుమారస్వామి, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

### పీహెచ్సీ డాక్టర్ పై అగ్రహించిన జిల్లా వైద్యాధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ ప్రథామిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా వైద్యాధికారి బి. రాజశ్రీ ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సి డాక్టర్ అందుబాటులో లేనందున, డాక్టర్ పైన అగ్ర హించారు. మాక్లూర్ పి హెచ్సి పరిధిలో డెంగ్యూ వ్యాధి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో ఉన్న రోగులతో మాట్లాడి,వైద్యసేవలు ఎలా ఉ న్నాయని,వైద్య సేవలగురించి తెలుసుకున్నారు. ఔషధ ఆన్లైన్ నమోదు పరిశీలించారు. ఆయుష్ డాక్టర్తో మాట్లాడి, ఆయుష్ సేవలను అభినం దించారు. పిహెచ్సి సిబ్బందిని పిలిసి సమయపాటించాలని, రోగులకు మెరుగైనా సెలందిం చాలని సూచించారు.కార్యక్రమంలో సి హెచ్ ఒ వెంకటేశం , పీహెచ్ సి సిబ్బంది ఉన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### ప్రజావాణికి 82 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో గత 15రోజుల నుండి వరిధాన్యం కోతలు ప్రారంభం అయ్యాయని వెంటనే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ జాన్కంపేట్ సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దన్వాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం అయన మాట్లాడుతూ... ఎడపల్లిమండలంలో రైతులు వరిధాన్యం కోసి సుమారు 15రోజులు అయినా కూడా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని దీని వల్ల రైతులు తీవ్ర ఇక్కట్లు, నష్ట పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల మిల్లర్లు, దళారులు తక్కువధరకే దాన్యాన్ని కొనుగోలు చేస్తూ ధాన్యం పచ్చిగా ఉన్నాయంటూ 3నుండి 5కిలోల తరుగు తీస్తూ రైతులకు నష్టం చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా సొసైటీల ద్వారా గానీ ఐకేపీల ద్వారా గానీ ధాన్యం కొనుగోలు కు ఎలాంటి ఆర్డర్స్ రాలేదని గన్నీ బ్యాగులుగాని, ట్రక్ షీట్ లు గానీ ఇంకా పంపిణీ చేయలేదన్నారు. అలాగే అరబెట్టిన ధాన్యం తుఫాను ప్రభావ వర్షాల వల్ల తడిసిపోయే ప్రమాదముందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. అయన వెంట సొసైటీ మాజీ డైరెక్టర్ పిట్ల సాయన్న తదితరులు ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను అభినందించిన టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని

టైమ్స్ఆఫ్ వార్త-హన్మకొండ:



నూతనంగా ఎన్నికైన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) కమిటీ సభ్యులను టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు అభినందించారు. సోమవారం హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వృత్తి పట్ల నిబద్ధత చాటుకుంటూ నిజమైన వార్తలను ప్రచురిస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విదంగా ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విదంగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రజలను చైతన్యం చేసే విదంగా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులు అందరు ఐకమత్యంతో కలసి నూతనంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, సమ్మెట రాజు, సట్ల అనిల్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల ఆందోళన





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /రెంజల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో సోమవారం రైతులు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,రైతు బందు డబ్బులను రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, రైతులు స్థానిక సొసైటీ ముందు దర్నా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రదాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భం బిఆరెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించడానికి ధాన్యాన్ని ఆరబెట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదని,అకాలవర్షాలు పడితే రైతులు నష్టపోతారని,కావున వెంటనే దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పటు చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా అధికారులు మంత్రులు ఎమ్మెల్యేలు రైతులకు నష్టం కాకుండా ఒక క్వింటాలుకు 3500రూపాయల మద్దతుదర, ఇవ్వాలని రైతులకు 500రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు బంధు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఖాతాలో ఒక రూపాయి వేయలేదని, తక్షణమే రైతుబంధు, రైతు భరోసా బోనసు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో సగానికి సగం కోతలు కోయడం జరిగింది. సన్న చిన్న కారు రైతులకు చాలా ఇబ్బంది అవుతుందని రైతులకు నష్టం కాకుండా కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని రైతులుకోరారు. రాస్తారోకో సమాచారం అందుకొన్న రెంజల్ ఎస్సై ఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

## గోదావరి నీటిలో మునిగి వ్యక్తి గల్లంతు...

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి /రెంజల్



గోదావరి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవషాత్తు నీటిలో మునిగి గల్లాంతైనా ఘటన రెంజల్ మండలంలోని కందకూర్తి గోదావరి నదిలో చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... బోధన్ పట్టణంలోని హెడ్ పోస్టాఫీసు ప్రాంతానికి చెందిన విభూది మాధవ్ అనే 39 సంవత్స రాల యువకుడు బంధువులు అంత్యక్రియల్లో భాగంగా కందకుర్తి గోదావరి నదిలో స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా నీటి ఉధృతికి నీటిలో మునిగి గల్లంతు అయ్యాడు. మృతుని జాడ తెలియక పోవడంతో బంధువులు రెంజల్ పోలీసులకు పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి మృతుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్యే కే.పీ వివేకానంద్కు జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ని జన్మదిన సందర్భంగా వారి క్యాంప్ ఆఫీసులో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.. ఈ కార్యక్రమం లో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి వీల్ చైర్ నిత్యావసర సరుకులు అందజేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**పేదలకు సహాయం చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ అభినందనీయం..**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో నివసించే దండంపల్లి రామస్వామి కి షుగర్ వ్యాధి కారణంగా ఇటీవల సర్జరీ చేసి కాలు తీసివేయడం జరిగింది. నడవలేని స్థితిలో ఉన్న రామస్వామికి హెూప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ వారి సహకారంతో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా వీల్ చైర్, నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని సంస్థ వారిని కోరారు. కార్యక్రమంలో మరేళ్ల శ్రీనివాస్, భిక్షపతి, మధులత, మీరయ్య, నరసింహులు, మల్లీశ్వరి, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, అమూల్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కే.పి వివేకానందకు జన్మదిన శుభాకాంక్షలు

**తెలియజేసిన ఎమ్మెల్యేలు కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, తూము శ్రావణ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి వివేకానంద కి ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులలో మౌళిక సదుపాయాలే ముఖ్యం

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు సురేందర్, లక్ష్మీనారాయణ, వినోద్ కుమార్**

**నిజామాబాద్, బోధన్ గృహ వసతి నిర్మాణాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన**

**జిల్లా కోర్టు లిఫ్ట్ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



న్యాయస్థానాలలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలకు, న్యాయస్థానాలు మౌలిక వసతుల కల్పన ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మి నారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్ అన్నారు. నిజామాబాద్, బోధన్ కోర్టు ప్రాంగణాలలో న్యాయాధికారుల కోసం నూతనంగా నిర్మించనున్న గృహ వసతి నిర్మాణాలకు వారు వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వాగతోపన్యాసం చేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్థులు న్యాయవాదులు, న్యాయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ.. నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాలలో న్యాయాధికాలుకు అదే ప్రాంగణాలలో అందుబాటులో ఉండే విధంగా గృహ సముదాయాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా ఆయన అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ ను పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి మాట్లాడుతూ.. కోర్టు సముదాయాలలోనే న్యాయాధికాలుకు క్వార్టర్స్ ఉండడం మూలంగా త్వరితగతిన వారు కోర్టు విధులకు చేరుకోగలరని అన్నారు. దీని వలన దూర భారం తగ్గి కోర్టు విధులలో న్యాయాధికాలు నిమగ్నం కాగలుగుతారని ఆయన పేర్కొన్నారు. కోర్టు సముదాయాలలో న్యాయాధికాలుక గృహ వసతి కల్పించడం వలన భద్రతప రమైన సమస్యలు ఉండవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ అన్నారు. పూరాతన క్వార్టర్స్ స్థానంలో నూతనమైనవి ఆధునిక పద్ధతిలో నిర్మాణం చేయాలని ఆయన రోడ్డు భవనాల శాఖ అధికారులకు సూచించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా శిథిలావస్థకు చేరిన ఓల్డ్ క్వార్టర్స్ స్థానంలో నూతనమైన క్వార్టర్ నిర్మించుకోబోవడం శుభసూ చకమన్నారు. లిఫ్ట్ లను మంజూరు చేసిన హైకోర్టు న్యాయ మూర్థులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పాత విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విధంగా విధానపరమైన నిర్విధంగా తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలుకు సౌలభ్యకరం గా ఉండే విదంగా న్యాయాధికాల నూతన భవన నిర్మాణాలు ఉ ంటాయని ఆశించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్భూ, గోపికృష్ణ, చైతన్య, బార్ ప్రధా కార్యదర్శి వసంత్ రావు, ఉపాధ్యాక్షుడు రాజు, బార్ ప్రతినిధులు దీపక్, శ్రీకాంత్, సురేష్, కవిత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రావు, ఆకుల రమేష్, ఆశా నారాయణ, మానిక్ రాజు, రవిప్రసాద్, బాను తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అన్నదాత విలవిలా..

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



నిజామాబాద్‌లో జిల్లాలో కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీరని నష్టం కలిగించింది. ఒక్కసారిగా వర్షం కురవడంతో ధాన్యం మొత్తం తడిసిపోయింది. నాలుగు నెలలుగా కష్టపడి పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతన్నలు శ్రమించినా లాభం లేకుండాపోయింది. కోత కోసి అరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.బోధన్ నియోజకవర్గంలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్ బోధన్ మండలాల్లో కురిసిన వర్షానికి వరి పంట నేలకొరగగా,ఆరబోసిన ధాన్యం నీళ్ల పాలై ధాన్యం తడిసి ముద్దయింది.ఎడపల్లి మండల కేంద్రం శివారులోని శివాలయం, సొసైటీ పాత గోదాం వద్ద, మండలంలోని ఆయా గ్రామాల్లో కల్లాల్లో, రోడ్లపై రైతులు అరబోసిన ధాన్యం మొత్తం వర్షానికి తడిసి నీటిపాలైంది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయం ఆలస్యం కావడంతో కేంద్రాల ఏర్పాటు చేయలేకపోయారని రైతులు ఆరోపించారు. వర్షాకాలం వెళ్ళి చలికాలం వచ్చిందని దీంతో వర్షం నుంచి రక్షణ ఏర్పాట్లు చేసుకోలేదని తెలిపారు. వర్షానికి పొలాల్లో పంట నెలకొరిగిందని ఆవేదన చెందారు రైతులు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు వేగంగా పూర్తిచేయాలని అన్నదాతలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# ప్రతి జీవికి భగవంతుడు ఒకేలా తెలివితేటలు, ఆరోగ్యాన్ని ఇస్తాడు

**జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి**

**స్నేహ సొసైటీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






సృష్టిలో భగవంతుడు ప్రతి జీవికి ఒకేలా తెలివితేటలు, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడని జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ ప్రతి ఒక్క జీవికి భగవంతుడు ఒకేలా తెలివితేటలు, ఆరోగ్యాన్ని అందిస్తారని తెలిపారు. ప్రతి జీవిలో సైతం మెదడు అనేది చాలా కీలకంగా పనిచేస్తుందని వారు తెలిపారు. శరీరంలో ఏ పని జరగాలన్న మెదడు ద్వారా నాడీ వ్యవస్థ ఆరోగ్య సంరక్షణ పనులు జరుగుతాయని తెలిపారు. అయితే కొన్ని సందర్భాల్లో తల్లి గర్భంలో శిశువు ఉన్నప్పుడు అనవసరమైన ఆహార పదార్థాలు అలాగే వారు ఉండే విధానం అలవాట్ల ప్రకారంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. ఎప్పుడైతే తల్లి గర్భంలో వైద్యులు సూచించినట్టు జాగ్రత్తలు పాటించడంతో పాటు సరైన ఆహార పదార్థాలు తీసుకున్నప్పుడు ఎలాంటి రుగ్మతలు లేకుండా పిల్లలు జన్మిస్తారని వారు చెప్పారు. అలాగే అనుకోని సందర్భంలో శిశువులు మానసికంగా శారీరకంగా రుగ్మతలతో జన్మించినప్పటికీ వారిని చిన్నచూపు చూడడం వారి గురించి పట్టించుకోకపోవడం, వారిలో తెలియని మానసిక ఒత్తిడికి గురవుతారని తల్లిదండ్రులు గ్రహించాలని సూచించారు. మానసికంగా పిల్లలు సరిగ్గా లేనప్పటికీ వారిని నిరుత్సాహపరచకుండా వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లినప్పుడే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం మన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న స్నేహా సొసైటీలో ఉన్న దివ్యాంగ, అంద పిల్లలు చదువుకొని ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం నియామకమైన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో సైతం ఓ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా స్నేహ సొసైటీలో పని చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందరని గుర్తు చేశారు. మానసిక దివ్యంగా విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

**పిల్లల బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దడం సాధ్యం.. డాక్టర్ రవితేజ**

అనంతరం ప్రముఖ మానసిక వైద్య నిపుణులు రవితేజ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు మానసిక దివ్యంగులైనప్పటికీ, మామూలుగా ఉన్నప్పటికీ వారి ప్రవర్తన గమనించి వారికి అనుకూలంగా వారిని ఏ విధంగా ప్రేమతో మార్చుకునే విధంగా, వారికి తెలియకుండానే వారి విధానంలో వెళ్లి వారు చేస్తున్న తప్పును వారు తెలుసుకునేలా చేయడం ద్వారా మీ పిల్లల భవిష్యత్ బంగారు మయంగా తీర్చిదిద్దడం సాధ్యమని వారు తెలిపారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారి భవిష్యత్తు అంధకారంగా మారడానికి కూడా తల్లిదండ్రుల కార్యక్రమం ఉ ంటుందని వారు చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని, వైద్య నిపుణులను పలువురు భక్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సోషల్ వర్కర్ సంధ్య, స్నేహ సొసైటీ సిబ్బంది, మానసిక దివ్యంగా, అంద విద్యార్థులు పాల్గొన్నారు.

## మాక్లూర్ కేజీబీవీ ఎస్వోపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన పి.డి.ఎస్.యు.**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మాక్లూర్ కేజీబీవీలో 6వ తరగతి చదువుతున్న సహస్ర అనే దళిత విద్యార్థినిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ పై, ఇందుకు అనుమతించిన ఎస్ వో పై బాలికల సంరక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ మాక్లూర్ కేజీబీవీలో సోషల్ టీచర్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు తన బంగారు గొలుసు పోయిందని విద్యార్థినిలనందరినీ భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు. అంతటితో ఆగకుండా సహస్ర అనే 6వ తరగతి విద్యార్థినిని ఎస్ ఓ సహకారంతో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాలపల్లిలో గల ఫకీరు దగ్గరికి తీసుకు వెళ్లి మంత్రాలు (అంజనం) చేయించడం దుర్మార్గమన్నారు. సహస్ర క్లాస్ టీచర్ (హిందీ) తీసుకువెళ్లవద్దని వారించినా ఎస్.ఓ కల్పించుకొని నీకెందుకు, నేను పర్మిషన్ ఇస్తున్నాను అని, సీఆర్టి గౌతమితో సహస్రను ఆటోలో పంపిందన్నారు. సహస్ర తల్లిదండ్రులకు ఎలాంటి కనీస సమాచారం లేకుండానే, టీచర్ గౌతమి ఒక వర్కర్ సహాయంతో సహస్రను ఫకీరు దగ్గరికి తీసుకెళ్లిందన్నారు. మాలపల్లిలో ఫకీరు సహస్రకు ఏవో లేపనాలు పూసి, అంజనం వేసి భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. అప్పటినుంచి విద్యార్థిని సహస్ర తీవ్ర భయభ్రాంతులకు గురవుతుందన్నారు. ప్రస్తుతం తనను వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారని తెలిసిందన్నారు. ఇప్పటికే మాక్లూరు కేజీబీవీ ఎస్.ఓపై అనేక ఫిర్యాదులు, పత్రికా కథనాలు వస్తున్నాయన్నారు. ప్రస్తుత ఘటనలో టీచర్, ఎస్.ఓ ల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ భావజాలాన్ని పెంచాల్సిన టీచర్లే ఇలా మూఢనమ్మకాలను ఆశ్రయించడం దారుణమన్నారు. వీరి చర్య బాలల సంరక్షణ చట్టం ప్రకారం సీరియస్ నేరమని, మంత్రాల పేరుతో విద్యార్థులలో అశాస్త్రీయ భావజాలాన్ని నింపడం కూడా చట్టప్రకారం నేరమన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షార్హులన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన టీచర్, ఎస్.వోలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇలాంటి భావజాలాన్ని, దుర్ఘటనలను నియంత్రించాలని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో తగు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు.నాయకులు నాగేష్, నసిర్, సృజాన్, సంతోష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో ఇచ్చిన పిర్యాదుకు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రజావాణి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ మునిసిపల్ కార్యాలయం ఎదురుగా సిపిఐ ఆధ్వర్యంలో గత ప్రజవాణి లో ఇచ్చినా సమస్యను పరిష్కరించడం లేదని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరినగర్ 127 డివిజన్లో రోడ్డు పైకి అలాగే ఇతరుల స్థలంలోకి షెడ్ లు వేశారని, వాటిని వెంటనే తొలగించాలని వారం క్రితం పిర్యాదు చేసినప్పటికి నేటికీ అధికారులు నేడు,రేపు అంటూ తాత్సరం చెయ్యడం సిగ్గుచేటని,నిర్లక్ష్యం వీడి వెంటనే తొలగించాలని లేనిపక్షంలో కదిలేది లేదని హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ నర్సింహులు స్పందించి తీసివేస్తామని చెప్పడం జరిగింది. ఒకవేళ తీసివెయ్యకపోతే తిరిగి ధర్నా నిర్వహిస్తామని చెప్పి ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యథితిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ హాజరుకాగా,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్,మండల కార్యవర్గ సభ్యులు సదానంద్,కృష్ణ, శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నర్సయ్య,మండల పార్టీ నాయకులు బాబు, ఇమామ్, యకుబ్ , చారీ,నాగప్ప, సుంకిరెడ్డి, శ్రీనివాస్, ముసలయ్య, రవి, రాములు, యాదయ్య, బాలరాజ్, నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి , తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,అంజయ్య లు మద్దతు తెలపడం జరిగింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
22-10-2024
8


# విద్య హెర్బ్స్ దాతృత్వం

## పాఠశాలకు సభావేదిక ఏర్పాటు కంపూటర్లు, సౌండ్ సిస్టమ్ అందజేత

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే విద్య హెర్బ్స్ ఆకాంక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మరిపెడలోని విద్య హెర్బ్స్ సంస్థవారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ కు మూడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల సభావేదిక ను నిర్మించి ఇచ్చినారు. లక్ష రూపాయల విలువ గల కంపూటర్స్, సౌండ్ సిస్టమ్ సామాగ్రిని ప్రధానోపాధ్యాయులు అనంతరావు,సంస్థ జనరల్ మేనేజర్ రాజేష్ . డిప్యూటీ మేనేజర్ శివ కేమిశెట్టి , అకౌంటెంట్ వసంత్ , కంపెనీ ప్రతినిధి శ్రావణ్ లు అందించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్య హెర్బ్స్ జనరల్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ విద్య హెర్బ్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్ దాతృత్వం తో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్న వారి ఆకాంక్ష మేరకు సభావేదికను నిర్మించి ఇచ్చామని, బాలికల అవసరాలకు తగినట్లుగా ఆధునిక మరుగుదొడ్లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయులు అనంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని, విద్య హెర్బ్స్ వారు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం సంతోషదాయకమని, పాఠశాలకు కావలసిన అన్ని వసతులు కల్పిస్తున్నందుకు గాను వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్టాఫ్ సెక్రెటరీ రాంమోహన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రంలు ప్రారభం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరి మండలం వెలిశాల, గుండెపురి గ్రామాలలో సేర్ఫ్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ హరిప్రసాద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తాలు మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకుని తేమశాతం సన్న రకానికి 14 శాతం దొడ్డు రకం 17శాతం ఎక్కువ ఉండకుండా ఆరబెట్టు కొని కేంద్రానికి తీసుకురావాలని చెప్పారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు ఏ గ్రేడ్ రూ.2320లు, బి గ్రేడ్ రూ.2300లు అందిస్తుందని చెప్పారు. దళారులకు రైతులు ధాన్యాన్ని విక్రయించకుండా ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపటి మల్లయ్య, మహిల సమైక్య అధ్యక్షురాలు అలకుంట్ల ఉపేంద్ర, మాజీ జెడ్పిటిసి పాలకుర్తి రాజయ్య, లింగయ్య, ఏపిఎం మధుసూదన్, ఏఓ నాగేశ్వరరావు, సీసీలు విజయలక్ష్మి, ఇద్దయ్య, వివో ఏ లు సరస్వతి, మాధవి రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదన్‌లో మైనర్ బాలికతో బ్యాడ్ టచ్

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సభ్య సమాజం తలదించుకునే సంఘటన

**సంఘటనను పది రోజులపాటు గోప్యంగా ఉంచిన జిల్లా డిసిపిఓ అధికారి సైదులు ఇతర ఉన్నత అధికారులు**

**సంఘటన వెలుగు చూడడంతో హుటాహుటిన భువనగిరి పోలీసులకు ఫిర్యాదు చేసిన సైదులు**

**ఫోక్సు చట్టం కింద కేసు నమోదు విచారిస్తున్న భువనగిరి టౌన్ పోలీసులు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి









ఒక డాక్టర్ పొరపాటు చేస్తే రోగి మరణించవచ్చు..? ఒక ఇంజనీర్ నిర్మాణ కట్టడం లో పొరపాటు చేస్తే ఆకట్టడం కూలిపోవచ్చు? అదే ఒక పాఠశాల ఉపాధ్యాయులు లోపాలు చేస్తే విద్యార్థులు తమ లక్ష్యచేదనలో కాకావికలమై బాల్యంలో చోటు చేసుకున్న అవాంఛనీయ సంఘటనలను మరువలేక వారు భవిష్యత్తులో శూన్యం వైపు పయనించవచ్చు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల భవిష్యత్తు కోసం, విద్యాపరంగా మెరుగుపరిచేందుకు గురుకుల పాఠశాలలతోపాటు బాల సదనాలను ఏర్పాటు చేసింది, అంతేగాక వివిధ ప్రాంతాల్లో ఎన్జీవో లతో పాటు బాలసదన్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని ప్రోత్సహించింది. కానీ ఈ బాల సాధనాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు వారి విధులను గాలికి వది లేయడంతో అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకుంటున్న వెలుగు చూడలేక పోతున్నాయని అలల కుల పోరాట చంటి నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బాల సదన్ పాఠశాలలో ఈ నెల 14న జిల్లా లీగల్ సర్వీసెస్ సదర్ ఉన్నతాధికారి జైపాల్, దీప్తి చీఫ్ లీగల్ అధికారి శంకర్, ఎన్ ఎల్ ఎస్ ఏ డి అధికారి నరసింహారావుతోపాటు అతని అటెండర్ వెంకట్ రెడ్డి, జిల్లా డిసిపిఓ సైదులు, సి డబ్ల్యూ సి అధికారిని జయశ్రీ, పి ఓ యం అలివేలు తో పాటు బాల సదన్ నిర్వహణ అధికారులు లలిత, మహాలక్ష్మి, సేవిక లక్ష్మమ్మ హౌస్ మేనేజర్ పద్మ, సోషల్ వర్కర్ శ్రీలత తో పాటు వివిధ పాఠశాలలో చదువుతున్న అనాథ 12 మంది మైనర్ విద్యార్థినులతో కేక్ కోసి రాత్రి 7 గంటలనుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డి యల్ ఎస్ ఒడి నరసింహారావు వెంట వచ్చిన అతని అటెండర్ వెంకట్ రెడ్డి అనాథ బాలసదన్ మైనర్ బాలికల పట్ల అనుచితంగా వ్యవహరించాడని బాలసదన్ నిర్వాహకులు తెలిపారు. దసరా సెలవుల సందర్భంగా వలిగొండ శాంతి నిలయం ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న సేల్ కేర్ సెంటర్ లో ఏడవ తరగతిలో విద్యా అభ్యసిస్తున్న తన్మఇ అనే మైనర్ విద్యార్థిని బాత్ రూమ్ కి వెళ్ళగా వెనక వెళ్లిన అటెండర్ వెంక రెడ్డి అనుచితంగా వ్యవహారించడమే గాక ఆ అమ్మాయి శరీరానికి బ్యాడ్ టచ్ చేయడంతో భయభ్రాంతులకు గురైన ఆ మైనర్ విద్యార్థిని బాల సదన్ నిర్వాహకురాలితో విలపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారాన్ని ఆమె కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా, అటెండర్ వెంక రెడ్డి అనుచిత వ్యవహార శైలిపై తీవ్రంగా తీసుకోకుండా ఈ విషయం బయటికి పొక్కుతే తమ ఉద్యోగాలకు పెసర వస్తుందని హెచ్చరిస్తూ ఈ విషయాన్ని ఇక్కడనే ఇంతటితో వదిలి వేయాలని, అంతేగాక ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చమని సర్దిచెప్పి వెళ్ళిపోయారు. అంతేగాక ఈ పూర్తి వ్యవహారానికి జిల్లా అధికారి సైదులు కూడా పక్షం రోజులపాటు దాచి పెట్టడంతో ఎట్టకేలకు ఈ వ్యవహారం బయటికి పొక్కడం తో. వెనువెంటనే జిల్లా అధికారి సైదులు భువనగిరి పట్టణ పోలీసులకు ఈ సంఘటనపై లిఖితపూర్వక ఫిర్యాదు చేయగా, అటెండర్ వెంకటరెడ్డి పై క్రైమ్ నెంబర్ 413/2024 అండర్ సెక్షన్ 75,351 రేట్ విత్ రెండు భారత్ న్యాయ సహిత చట్టంతో పాటు, ఫోక్ షో చట్టం సెక్షన్ 8 రీడ్ విత్ 7 కింద క్రిమినల్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలపై ఆరా తీసేందుకు టైమ్స్ ఆఫ్ వార్త సైదులు కార్యాలయానికి వెళ్ళగా హడావుడిగా పోలీస్ స్టేషన్ పోతున్నానని చెప్పి మొఖం చాటేసి వెళ్లిపోయారు. తదనంతరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తు కార్యకర్తలదే

**కష్టపడిన వారికి ఉన్నత పదవులు కల్పించే గురుతర బాధ్యత కాంగ్రెస్ పార్టీది**

**ప్రతి కార్యకర్తను గుండెకు హత్తుకొని ముందుకు తీసుకెళ్తాం**

**మొదటి ప్రాధాన్యతగా వారికే అవకాశం**

**సిఎస్ఐ డిచ్పల్లి సిఎంసి లో మరో మెడికల్ కాలేజ్ తీసుకొస్తాం**

**నో లాస్ట్ నో ప్రాఫిట్ తో నడిచే సిఎస్ఐ సంస్థకు చేయూతనివ్వాలి**

**అన్ని విధాలుగా దోచుకున్నారు, ఎనిమిది లక్షల కోట్ల అప్పు మిగిల్చారు**

**అంబాసిడర్ కారు స్థాయి నుంచి పదుల సంఖ్యలో ఇంపోర్టెడ్ కార్లకు ఎదిగారు**

**చిప్ప చేతికి ఇచ్చారు మీ నాన్నగారు.. కేటీఆర్‌కు మహేష్ సూచన**

**కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం కార్యకర్తలకు ఉన్నత హెూదాలు**

**అందుకు ప్రత్యక్ష ఉదాహరణ నుడా చైర్మన్ కేశ వేణు**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**హాజరైన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి







నాటి నుంచి నేటి వరకు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అంకితభావంతో కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉన్న కార్యకర్తలదే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు అని ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీకోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా కేశ వేణు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాలు, కార్యకర్తల కృషితోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యకర్తల పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో ఒక మంచి క్యాబినెట్ ఉందన్నారు. కష్టపడే వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం తప్పక ఉంటుందని పార్టీ మారి వచ్చిన వారికి పదవుల్లో రెండో ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. కేసీఆర్ తెలంగాణను భ్రష్టు పట్టించారని, ఉద్యోగాలు ఇవ్వలేని బిజెపి, బీఆర్ఎస్ నేతలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని దోపిడీ చేసి అప్పులు ప్రజల నెత్తిన మోపారని ఆరోపించారు. ఒక అంబాసిడర్ కార్ స్థాయి నుంచి పదుల సంఖ్యలో ఇంపోర్టెడ్ కార్లకు ఎదిగిన కుటుంబం కల్వకుంట్ల ఏకైక కుటుంబమేనని స్పష్టం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పిన ఆ ప్రభుత్వం పూర్తిగా వారి కుటుంబాల ఎదుగుదలకే పాటు పడిందనే విషయాన్ని ప్రజలు గుర్తించారని తెలిపారు. అంతే కాకుండా ఈ పది సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసిన ఘనత మీ తండ్రికి దక్కుతుందని కేటీఆర్ కు సూచించారు. గ్రూప్ 1 పైన మాకు కూడా అనుమానాలు ఉండేవని అధికారులతో మాట్లాడి నివృత్తి చేసుకున్నామన్నారు. నిరుద్యోగులు. బీజేపీ, బీఆర్ఎస్ మాయలో పడొద్దని ఆయన అన్నారు. మెరిట్ స్టూడెంట్స్ కు ఏలాంటి అన్యాయం జరగదని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా విద్యా ప్రమాణాలు పెంచేందుకు మరో మెడికల్ కళాశాల జిల్లాకు కేటాయించాలని ముఖ్యమంత్రితో చర్చించామని తెలిపారు. ఇందులో భాగంగా మరో మెడికల్ కాలేజ్ కోసం చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా కు చెందిన క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ లో మరో మెడికల్ కాలేజ్ ను తీసుకువస్తామని ఆయన అన్నారు. నో లాస్ట్ నో ప్రాఫిట్ కింద నిర్వహిస్తున్న సిఎస్ఐ సంస్థను ఆదుకొని దానికి చేయూతనియాల్సిన అవసరం ఉందని, ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి మరో మెడికల్ కాలేజ్ కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

### సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం.. మంత్రి జూపల్లి..

నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల పార్టీ అని, పార్టీలో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది అన్నారు. సోషల్ మీడియాతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదును ఉద్యమంగా చేపట్టాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. రైతు భరోసా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, గత పది ఏళ్లలో రాష్ట్ర ఆర్థిక స్థితిని అధ్వానంగా తయారు చేశారని విమర్శించారు. కేసీఆర్ హయంలో చేసిన అప్పులకు నెలకు 6 వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. నియంతగా పాలించిన కేసీఆర్ కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన కేశ వేణును ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అహ్మద్ అలీ షబ్బీర్, ప్రచార కమిటీ చైర్మన మధు యాష్కీగౌడ్, కార్పొరేషన్ల చైర్మన్లు అనిల్, మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హ%శీ%దాన్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, మాజీ మంత్రి మ%శీ%దవ వెంకటేశ్వరరావు, కామారెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, డి. రాజేశ్వరరావు, ఆర్మూర్ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గౌడ్, నరాల రత్నాకర్, రాంభూపాల్, శేఖర్ గౌడ్, జివి రామకృష్ణ, పార్థసారథి, వైశాక్షి సంతోష్, ఆదే ప్రవీణ్, కొండపాక రాజేష్, కేశ మహేష్, మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కాంగ్రెస్ నాయకురాలు రేవతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత్స్య కార్మిక సహకార సంఘం వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తెలంగాణ మత్స్య కార్మిక సంఘం 24వ వార్షికోత్సవం సందర్భంగా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కాకర్ల రమేష్ ఆధ్వర్యంలో సభ్యులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని అని కోరారు. మత్స్య కార్మికుల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వాటా కల్పించాలని కోరారు. ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్య కార్మికుల కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియ చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గోనెల మల్లేష్ కార్యదర్శి చెరుకు శ్రీను, డైరెక్టర్ రెగుల మహేష్ మహేందర్, మదు, చెరుకు , సోమయ్య,అంజయ్య, గొడుగు సొమ్మల్లు తదితరులు పాల్గొన్నారు.

# విఘాతం కలిగిస్తే ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)..




అధికారులు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ట్రాఫిక్ నియంత్రణకు ఏఐని ఉపయోగించాలి

పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కూడా అధికారులు విరివిగా ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని వారి త్యాగాలు ఎనలేనివని కొనియాడారు. వారిలో రాష్ట్రానికి చెందిన గ్రేహౌండ్స్‌కు చెందిన కానిస్టేబుల్ కూడా ఉన్నారన్నారు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల పేర్లను సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ చదవగా సాయుధ పోలీసులు అమరుల స్థూపానికి వందన సమర్పణ చేశారు. ఈసందర్భంగా పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు, మాజీ డీజీపీలు అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
22-10-2024



## రేవంత్ చెప్పేవి పచ్చి అబద్ధాలు!

(మొదటి పేజీ తరువాయి)..



కంటే ఎక్కువ ప్రశ్నించాల్సింది జర్నలిస్టులేనని, లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై బీఆర్ఎసకు ఎనలేని గౌరవం ఉందని, ఎన్నడూ తాను ఎవరినీ అవమానించలేదన్నారు. విద్యుత్ చార్జీల విషయంలో ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో ప్రజలపై పెను భారం పడే అవకాశం ఉందని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచాలంటూ డిస్కమ్‌లు చేసిన 9 ప్రతిపాదనలను అంగీకరించొద్దని ఈఆర్‌సీ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈనెల 23న జరిగే బహిరంగ విచారణలో పాల్గొని అభిప్రాయాలు చెప్పాలని ఈఆర్‌సీ చైర్మన్ తమకు సూచించారన్నారు. రేవంత్‌రెడ్డి కుర్చీ పోతుంటే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధపడుతున్నారని, వారిద్దరూ రహస్య స్నేహితులని ఆరోపించారు. ముత్యాలమ్మ గుడి సంఘటనను తాను ఖండిస్తే శాంతిభద్రతల సమస్య అంటూ సైబర్ క్రైమ్ వాళ్లు తనపై ట్విట్టర్ కు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. ముఖ్యమంత్రికి చేతనైతే శాంతి భద్రతలను కాపాడాలని, సోషల్ మీడియాను ఏదో చేయాలని ప్రయత్నించటం అరాచకమని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక తిరోగమన పరిస్థితిపై సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విధ్వంసకర విధానాలతో జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రం ఆఖరి స్థానంలో నిలిచి అనూహ్యమైన ఘనతను సాధించిందని సోమవారం ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు.

## డైట్, కాస్మెటిక్ చార్జీలు 40శాతం పెంపు?

(మొదటి పేజీ తరువాయి)..



కాస్మెటిక్ చార్జీలు 16 ఏళ్ల నుంచి , డైట్ చార్జీలు ఏడేళ్ల నుంచి పెరగడం లేదు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీటి గురించి పెద్దగా పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత... ఈ చార్జీలను పెంచాలంటూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం తదితరులు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికి విజ్ఞప్తి చేశారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి ఈ నెల 17న బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం అధ్యక్షతన ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు కోసం ఈ కమిటీ పలు అంశాలను పరిశీలించింది. గత ప్రభుత్వం కాస్మెటిక్ చార్జీలపై నియమించిన కమిటీ 2023, మార్చి 1న ఇచ్చిన నివేదికను కూడా పరిశీలించింది. 2022, ఫిబ్రవరి 22న మహిళా శిశు సంక్షేమ శాఖ.... దివ్యాంగుల వసతి గృహాల్లోని విద్యార్థులకు పెంచిన డైట్ చార్జీలను పరిగణనలోకి తీసుకున్నది. అన్నీ పరిశీలించి 40 శాతం మేర నెలవారీ కాస్మెటిక్ , డైట్ చార్జీలను పెంచాలంటూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ చార్జీలను పెంచడం వల్ల రాష్ట్రంలోని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లోని 7,65,705 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని కమిటీ వివరించింది.

## విద్యుత్ ఛార్జీలు పెంచొద్దు : కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)..

ఉన్నదానికంటే 5 రెట్లు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని అన్నారు. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను కలిసి కోరినట్లు తెలిపారు. తెలంగాణ భవన్‌లో సోమవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ హయాంలో పదేళ్లలో ప్రజలపై భారం వేయకుండా ట్రూ అప్ చార్జీల కోసం నెలకు వెయ్యి కోట్లు ప్రభుత్వమే భరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్‌ను వ్యాపార వస్తువుగా చూస్తోంది, ఇది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టు అవుతుందన్నారు. ఇళ్లలో వాడుకునే కరెంట్‌కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్‌డ్ ఛార్జీలు 10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారని, ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుందని వాపోయారు. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుందని తెలిపారు. పరిశ్రమలన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారని, ఇది చాలా అసంబద్ధమైన ప్రతిపాదన అని, ఇది పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయమని పేర్కొన్నారు. పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయటమంటే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని చెప్పారు.



# వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలవాలి

**టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు**

**ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను అభినందించిన నిమ్మాని శేఖర్ రావు**

టైమ్స్ఆఫ్ వార్త-హన్మకొండ:



వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) ఆదర్శంగా నిలవాలని టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం హన్మకొండలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావును వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శేఖర్ రావు మిఠాయిలు తినిపించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్ళుగా వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ వృత్తి పట్ల నిబద్ధత చాటుకున్నారని, జర్నలిస్టుల సమస్యలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా పని చేసి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి కుమారస్వామి, సమ్మెట రాజు, సట్ల అనిల్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తరువాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**ప్రభుత్వం స్పందించాలి ముఖ్యమంత్రి పునరాలోచించాలి**

**మాదిగలకు అన్యాయం జరిగితే మలిదశ ఉద్యమమే..**

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అన్ని రాష్ట్రాల కంటే ముందే అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణను పక్కనపెట్టి ఉద్యోగ నియామకాలు చేస్తున్నారని మరోసారి తెలంగాణలో మాదిగలను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని ఉపసంఘం పేరుతో కాలయాపన చేయొద్దని కోరారు. వర్గీకరణ చేసేదాకా ఉద్యోగ ఖాళీలు చేయొద్దని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు తీరని అన్యాయం చేస్తుందని మరోసారి తెలంగాణలో మాదిగ మలిదశ ఉద్యమానికి ఈ ప్రభుత్వం ఉసిగొల్పుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాదిగల పోరాటం ఎంతో ఉందని, మాదిగల కృషితోనే నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు జాతీయ స్థాయి ఉద్యమానికి సైతం సిద్దమేనని హెచ్చరించారు.

# చిన్నారి వైద్య ఖర్చుల కోసం తల్లిదండ్రుల ఆరాటం..

**ఆర్థిక సహాయం చేయాలని వినతి..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి








అభం,శుభం తెలియని అందరితో కలిసి ఆనందంగా ఆడుకునే 7సంవత్సరాల చిన్నారి అరుదైన బోన్ మారో వ్యాధితో బాధపడుతోంది. కన్నవారు అష్టకష్టాలు పడుతూ స్థోమతకు మించి అప్పులు చేసి వైద్యం చేయిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే...ఎడపల్లి మండలంలోని ఏఆర్పి క్యాంపుకు చెందిన పాపగోని వినోద్ కుమార్ గౌడ్, రజిత దంపతుల సంతానం పాపగౌని సుమనస వందిని (7). వినోద్ దంపతులు ప్రైవేటు టీచర్లుగా పనిచేస్తూ బతుకు బండిని లాగుతున్నారు.ఇద్దరూ కష్టపడి ఒక్కగానొక్కా కూతురును కంటికి రెప్పలా సాకుతున్నారు.కానీ 20 రోజుల క్రితం సుమనస వందిని అనారోగ్యం బారిన పడింది.స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించినా ఫలితం లేకపోయింది. సుమనస వందినికి రక్త సంబంధిత వ్యాధి లక్షణాలున్నాయని హైదరాబాద్ కు తరలించాలని వైద్యులు సూచించడంతో హుటాహుటిన చిన్నారిని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.చిన్నారి పరిస్థితి విషమంగా ఉందని హైదరాబాద్ కు తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు సూచించడంతో చిన్నారిని హైదరాబాద్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో చేర్పించారు.అక్కడ వైద్యులు చిన్నారి సుమనస వందినికి పరీక్షలు నిర్వహించి ఆ చిన్నారి బోన్మారో వ్యాధితో బాధపడుతుందని, చికిత్సకు పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవు తాయని డాక్టర్లు తెలిపారు.గత 20 రోజుల నుంచి చికిత్సకు రూ. 8నుండి 9లక్షలు ఖర్చయ్యాయని.. ఇంకా 20నుండి 30లక్షలు ఖర్చు అవుతాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయన్నారు.ఇన్నాళ్లూ ఎలాగోలా అప్పుచేసి నెట్టుకొచ్చామని, ప్రస్తుతం అప్పులిచ్చేవారు కూడా లేరని చిన్నారి తండ్రి వినోద్ అంటున్నారు. దాతలు సాయం చేసి ఆదుకోవాలని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.గత రెండు రోజుల క్రితం ఎడపల్లి మండల బీజేపీ నాయకుడు కందగట్ల రాంచందర్ చిన్నారి తండ్రికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అయితే ఆర్థిక సహాయం చేయాలనుకొనే దాతలు ఫోన్ పే నెంబరు 8985866594 కు పంపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కనుమరుగై పోనున్న భువనగిరి మాస్‌కుంట

- **కుంటలో వర్షపు నీరు నిలవకుండా కుంటకట్టను గండి కొట్టిన అక్రమార్కులు..**
- **ఫార్మ్ ల్యాండ్ పేరిట ప్లాట్లు చేస్తున్న బడా రియాలటర్లు...**
- **చోద్యం చూస్తున్న రెవెన్యూ, వ్యవసాయ శాఖ, మున్సిపల్ అధికారులు.**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి








రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన చెరువులు, కుంటలు, నాలాల కబ్జాలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొరడ ఝుళిపిస్తుంటే, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కు కూత పెట్టు దూరంలో ఉన్న భువనగిరి మాస్ కుంట కనుమరుగైపోయేందుకు సిద్ధంగా ఉంది. ఈ భూములపై కన్నేసిన రియల్ టర్లు పాతకాలం నాటి మాస్ కుంటలో మీరు నిలవకుండా కుంట కట్టకు గండి కొట్టారు. అంతేగాక మీరు నిలవకుండా సోదర ప్రాంతాల నుండి మట్టిని తెచ్చి చదువును చేసే ప్రయత్నానికి ఉన్న మట్టి కుప్పలు నిదర్శనం. నీటిపారుదల శాఖ అధికారులు, రెవిన్యూ, మున్సిపల్ అధికారులు నిత్యం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ పోయే దారి పక్కనే ఈ దృశ్యాలు కనబడుతున్న ఏ ఒక్క అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోకపోవడం వారు ప్రభుత్వ ఆదేశాలను ఎంత పకడ్బందీగా అమలు చేస్తున్నారో భువనగిరి శివారులోని మాస్ కుంట ఎలా కనుమరుగై పోయేందుకు సిద్ధంగా ఉందో ఈసంఘటన నిదర్శనం.గతంలో ప్రభుత్వం నియమించిన లేక్ ప్రొటెక్షన్ కమిటీ హెచ్ఎండిఏ పరిధిలోని చెరువులు,కుంటలు, నాలాల పరిరక్షణ కోసం,జియో టాకింగ్ చేసిన విషయం తెలిసిందే. ఒకవేళ చెరువులు కుంటలు, నాలాల పరిదుల్లో కలిగి ఉన్న ఏక్ ఫాస్ల పట్టా శిఖం భూములను గుర్తించేందుకు ముందుగా రెవెన్యూ ఖాస్ర,చెస్సాల పహాని రికార్డుల ప్రకారము భువనగిరి మాస్ కుంట ఎన్ని ఎకరాలలో విస్తరించి ఉన్నది దాని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి కనుమరుగైపోకుండా మాస్ కుంటను రక్షించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అంతేగాక వివిధ సంస్థలకు కేటాయించిన గుట్టల నుండి వచ్చే వరద నీరు కూడా మాస్ కుంట నిండిన తర్వాత కుంటకాలువ ద్వారా దిగువ ప్రాంతలో ప్రవేశిస్తుంది. ఒకవేళ అక్రమార్కులు మాస్ కుంటను మట్టితో నింపి కుంటతోపాటు కుంట కాలువలను గండికోటి మీరు కుంటలో నిలవకుండా చేసి కనుమరుచేస్తే భవిష్యత్తులో గుట్టల నుండి వచ్చేభారీ వర్షపు నీరుతో ఆ ప్రాంతమంతా నిండి పోవడంతో భూములు పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ ను కూడా ప్రమాదం పొంచి ఉండబోనున్నదని మాస్ కుంట ప్రక్కన ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేగాక వ్యవసాయ భూములను ఫాం ల్యాండ్ల పేరిట గుంటలు గా విక్రయిస్తున్న వారిపై ఆయా తహసిల్దారులు కన్నేసి అటువంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066